# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక **వార్త**

సోమవారం 11 ఆగష్టు 2025


## బయటపడిన విజయనగర కాలం నాటి శిలాశాసనం

గాలివీడు, ఆగస్టు 10(ప్రభాతవార్త):

గాలివీడు మండలం నూలివీడు గ్రామం కొత్తబండివారిపల్లె సమీపంలోని శివాలయం వద్ద భారీ శిలాశాసనం ఉన్నదని స్థానిక నివాసి రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలియజేయగా శనివారం పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ లెక్చరర్‌గా పనిచేస్తున్న మలసాని ఆంజనేయరెడ్డి పరిశీలించి వివరాలను మైసూర్‌లోని పురావస్తు శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డికి పంపారు. ఈ భారీ శాసనం ఇంత వరకు వెలుగు చూడని విజయనగర చక్రవర్తుల కాలం నాటిదని తొందరలో పురావస్తు శాఖ అధికారులను అక్కడికి పంపి ఆ శిలాశాసనాన్ని పరిశీలించి పూర్తి వివరాలను వెల్లడి చేస్తామని తెలియజేశారు.



## కరుడుగట్టిన ఎర్రచందనం స్మగ్లర్ నాగ దస్తగిరి రెడ్డి అరెస్ట్

కడప, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్న చాపాడు పోలీసులు దస్తగిరి రెడ్డి పై రెండు సార్లు పిడి యాక్టు తో పాటు 86 ఎర్రచందనం రవాణా కేసులతో పాటు 34 దొంగతనం కేసులు ఉన్నట్లు విచారణలో వెల్లడి. ఇతనితో పాటు మరో 5 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు వీరి వద్ద నుండి 1 టన్ను బరువుగల 52 ఎర్రచందనం దుంగలు, రవాణాను ఉపయోగించిన 2 కార్లు, 1 బైక్ స్వాధీనం. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్పీ అశోక్ కుమార్. హెచ్చరిక.



# ఒంటిమిట్టలో నువ్వా! నేనా!!

## పట్టు నిలుస్తుందా... ప్రతిష్ట గెలుస్తుందా

రాజంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:

ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నిక నువ్వా నేనా అన్నట్లు మారింది. టీడీపీ, వైసీపీలకు గెలుపు ప్రతిష్టాత్మకంగా మారింది సాక్ష్యాత్తు పార్టీ అధినేతలే అటు పులివెందుల, ఇటు ఒంటిమిట్ట ఫలితాలపై పర్యవేక్షిస్తున్నారంటే ఉప ఎన్నిక ఫలితం ఎలా ప్రభావితం చేస్తుందో అర్ధం చేసుకోవచ్చు. ఉప ఎన్నిక ఫలితం వల్ల ఏ ప్రధాన రాజకీయ పక్షానికి ఒరిగేదేమి లేకపోయినా ప్రజాభిప్రాయాన్ని ప్రతిభింబింపచేస్తుంది. వైసీపీకి పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సొంత జిల్లా కావడం, గతంలో ఇక్కడ వైసీపీనే గెలిచి ఉండటం వల్ల ప్రతిష్టాత్మకంగా మారింది. పట్టు నిలుపుకునేం దుకు వైసీపీ సర్వశక్తులు ఒడ్డి గెలుపు కోసం ప్రయత్నం చేస్తోంది. మరో వైపు అధికార తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్టలో విజయాన్ని ప్రతిష్టగా భావిస్తోంది. ఫలితంగా సార్వత్రిక ఎన్నికలను తలపించేలా ప్రచారం ముగిసింది. అదేవిధంగా నోట్ల పంపిణీలోనూ వైసీపీ దూకుడుగా ముందుగానే పంపిణీ చేసింది. ఊహించని రీతిలో అధికార పక్షం మరింత ధీటుగా పంపిణీ చేపట్టింది. వైసీపీకి అనాధిగా వస్తున్న సాంప్రదాయ ఓటు బ్యాంక్‌ను బద్దలు కొట్టేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పక్కా స్కెచ్ వేశారు. మరోవైపు పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జగన్‌మోహన్ రాజు కూడ తనదైన శైలిలో వైసీపీ మూలాలను దెబ్బతీసేలా పావులు కదుపుతున్నారు. ఎలాగైన ఒంటిమిట్టలో తాను ఏకగ్రీవంగా గెలిచిన జడ్పీటీసీ స్థానాన్ని గెలచడం ద్వారా వైసీపీకి ఒంటిమిట్టలో పట్టు కోల్పోనివ్వకుండా ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి, ఇంకోవైపు రాస్యసభ సభ్యుడు మేడా రఘునాథ్ రెడ్డిలు శక్తివంచన లేకుండా పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట ఉప ఎన్నిక విజయ అవకాశాలపై 'వార్త' అందిస్తున్న కథనం ఇది.

ఒంటిమిట్ట మండలంలో 24వేల606 మంది ఓటర్లు ఉన్నారు. 13గ్రామ పంచాయతీలు ఉన్న ఈ మండలంలో 30పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. మండలంలోనే కొత్తమాధవరం పంచాయతీ 3651మంది ఓటర్లతో ప్రధాన పంచాయతీగా ఉంది. మంటపం పల్లె పంచాయతీలో 2257మంది, సాలాబాద్ పంచాయతీలో 2183మంది ఓటర్లు ఉన్నారు. అలాగే ఒంటిమిట్ట గ్రామ పంచాయతీలో 1932 మంది ఓటర్లు ఉన్నారు. పెన్న పేరూరులో 1861, చింతరాజు పల్లె 1471, రాచగూడిపల్లె 1310, నడింపల్లె 1049, నర్వకాటి పల్లె 1004, గంగపేరూరు 924, కోనరాజు పల్లె 852, గొల్లపల్లె 809, కొండమాచుపల్లె పంచాయతీలో 743మంది ఓటర్లు ఉన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఈ మండలంలో 3500ఓట్ల ఆధిక్యత లభించింది. అప్పుడు వైసీపీ అధికారంలో ఉండటం, ఓటుకు నోట్ల పంపిణీలో టీడీపీ కంటే రెండు రెట్లు అధికంగా సొమ్ము పంపిణీ చేయడం కలిసి వచ్చింది. కానీ ఈ ఎన్నికల్లో ఆ పరిస్థితి లేదు. ముఖ్యంగా టిడిపి హయాంలోనే చంద్రబాబు కీలక నిర్ణయం వల్ల ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని భద్రాచలం స్థానంలో ఎంపిక చేయడం, శ్రీరామ ఎత్తిపోతల పథకం ఏర్పాటుచేయడం తాజాగా అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు చేపట్టడం ఆ పార్టీకి కలిసొచ్చే అంశం. అయితే సాంప్రదాయ ఓట్ బ్యాంక్‌ను పరిశీలిస్తే వైసీపీకి రెడ్డి సామాజికవర్గం ఓట్ బ్యాంక్ బలంగా కనిపిస్తోంది. అందుకే టీడీపీ కూడ రెడ్డి సామాజిక అభ్యర్ధినే రంగంలోకి దించింది. మరోవైపు టీడీపీ అభ్యర్థి అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి ఇరగం రెడ్డి వెంకట సుబ్బారెడ్డిపై టీడీపి అవినీతి అక్రమాల చిట్టాను టిడిపి బయటపెట్టింది. ఇది ఎంత మేరకు వైసీపిని దెబ్బతీస్తుందో వేచి చూడాల్సిందే. గత ఎన్నికల్లో 6520 మంది ఓటర్లు ఉన్న కొత్త మాధవరం, ఒంటిమిట్ట, కొండమాచు పల్లె గ్రామ పంచాయతీలలో తెలుగుదేశం పార్టీకి ఆధిక్యత లభించింది. తాజాగా రెడ్డి సామాజిక వర్గం ఓట్ బ్యాంక్ నిర్ణయాత్మక శక్తిగా ఉన్న మంటపం పల్లె పంచాయతీ నుంచే జడ్పీటీసీ అభ్యర్ధి కృష్ణారెడ్డి పోటీ చేస్తుండటంతో స్థానిక అంశంగా మారే అవకాశాలు లేకపోలేదు. దీని వల్ల అక్కడ వైసీపీ ఆధిక్యతకు గండి పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు నగేష్, కృష్ణారెడ్డి మరి కొందరూ టీడీపీలో చేరడం కలిసొచ్చే అంశం. మరోవైపు చింతరాజు పల్లె, కోన రాజుపల్లె పంచాయతీల్లో గత ఎన్నికల్లో వైసీపీకి పనిచేసిన కొంతమంది నేతలు తాజా ఎన్నికల్లో టీడీపీ వైపు మొగ్గ చూపడం క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఇక సాలాబాద్ పంచాయతీ నుంచి ఎంపీపీ లక్ష్మీదేవి ఆమె భర్త శ్రీనివాసులు రెడ్డి టీడీపీలో చేరడం వల్ల కొంత వరకు అక్కడ బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే బీసీ, ఎస్సీ ఓట్ బ్యాంక్‌పై టీడీపీ గురి పెట్టింది. పెన్నపూరూరు గ్రామ పంచాయతీలో గత ఎన్నికల్లో క్రియాశీలకంగా వైసీపీకి పనిచేసిన సీనియర్ నేత గజ్జల నరసింహారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తాజాగా పార్టీ మండల కమిటీ అధ్యక్షుడుతో పాటు ఇతర రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు కూడ పార్టీలో చేరడం వల్ల వైసీపీ ఆధిపత్యానికి గండి పడే సూచనలు కనిపిస్తున్నాయి. గొల్లపల్లె పంచాయతీలో నువ్వా నేనా అన్నట్లు కనిపిస్తున్న ఈ ఎన్నికల్లో బీసీ ఓటర్లు నిర్ణయాత్మక శక్తిగా మారారు. ఇక గంగపేరూరు పంచాయతీలో కీలకమైన కొత్తపల్లె, ఇబ్రహీం పేట గ్రామాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముమ్మర ప్రచారం నిర్వహించారు. పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరడం ఇక్కడ కలిసొచ్చే అంశం. నర్వకాటి పల్లె గ్రామ పంచాయతీలో కూడ పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరడం కలిసిరానుంది. దీని వల్ల అక్కడ అనాదిగా వైసీపీకి ఉన్న ఆధిక్యతకు గండి పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇకపోతే రాచగూడి పల్లె పంచాయతీలో క్షత్రియ, బీసీ వర్గాల ఓటర్లదే ప్రాభల్యం. మారిన రాజకీయ సమీకరణ నేపధ్యంలో క్షత్రియులు ఇక్కడ నిర్ణయాత్మక శక్తిగా మారారు. వారిని వైసీపీలో ఉన్న కొంతమంది నేతలను టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు, జనసేన సమన్వయ కర్త ఎల్లటూరి శ్రీనివాసరాజులు ఈ దఫా టీడీపీ అభ్యర్ధిని గెలిపించాలనే స్వయంగా ప్రచారం నిర్వహించారు. ఇది ఏ మేరకు ఫలితాన్ని ఇస్తుందో బట్టి ఈ పంచాయతీలో మెజార్టీ తెలుస్తుంది. ఇక నడింపల్లె గ్రామ పంచాయతీలో వైసీపీకి ప్రతి ఎన్నికలోనూ ఆధిక్యత వస్తోంది. ఈ దఫా కూడ ఈ ఆధిక్యాన్ని దెబ్బకొట్టేందుకు ఎస్సీ, బీసీ సామాజిక ఓట్ బ్యాంక్‌ను మరింత బలంగా మార్చేందుకు టీడీపీ నాయకత్వం పనిచేసింది. రెడ్డి సామాజిక వర్గం ఓట్లలో చీలిక వస్తే ఇక్కడ వైసీపీకి ఆధిక్యత తగ్గే అవకాశం ఉంది. ఈ విధంగా ఒంటిమిట్టలో పోటీ రసవత్తరంగా మారింది. అభివృద్ధి పైనే టీడీపీ నమ్మకం పెట్టుకుంది. మరోవైపు ఒంటిమిట్ట రామాలయ అభివృద్ధి, ఎత్తిపోతల పథకంతో పాటు మండలంలో చేసిన అభివృద్ధిని ప్రచారంలో వాడిండి. ముఖ్యంగా జగన్ 5ఏళ్ల హయాంలో ఒంటిమిట్టకు ఏమి చేశారని ప్రశ్నించింది. దీనికి వైసీపీ వద్ద సమాధానం లేకుండా పోయింది. వైసీపీ బలం అంతా రెడ్డి సామాజిక ఓట్ బ్యాంక్ పైనే కనిపిస్తోంది. టీడీపీ ప్రధానంగా చేనేత కార్మికులు, బలిజ సామాజిక వర్గం, బీసీలు, క్షత్రియ ఓట్ బ్యాంక్‌పై నమ్మకంగా కనిపిస్తోంది. ఈ విధంగా ఒంటిమిట్టలో అభివృద్ధి, సాంప్రదాయ ఓట్ బ్యాంక్ మధ్యే పోటీ జరిగేటట్లు కనిపిస్తోంది. టీడీపీ పాజిటివ్ ఓట్ పైనే విశ్వాసం వ్యక్తం చేస్తోంది. 14న ఒంటిమిట్ట ఫలితం తేలనుంది.



అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి(టీడీపీ)



ఇరగం రెడ్డి వెంకట సుబ్బారెడ్డి(వైసీపీ)

## జడ్పీ ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, జిల్లా ఎస్పీ, జెడ్పి సీఈవో

రాజంపేట, ఆగస్టు 9 ప్రభాతవా ర్త

ఈనెల 12న జరగనున్న జడ్పిటిసి ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వెల్లడించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ పక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఆదివారం కడప కలెక్టరేట్లోని వీసీ హాల్లో పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పులివెందుల ఒంటిమిట్ట ఉప ఎన్నికలను పకడ్బందీగా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 12న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి మొదటి విడత రాండమైజేషన్ పూర్తి చేసి రెండు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సంబంధించిన మెటీరియల్ను పోలింగ్ కేంద్రాలను పంపించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 ఆదివారం సాయంత్రం వరకు ఉప ఎన్నికల క్యాంపెయిన్ సమయం ముగుస్తుందని అభ్యర్థులు, పార్టీలు, ప్రతినిధులు, ఎటువంటి ప్రచారం నిర్వహించడం నిషేధమన్నారు. అలాగే స్థానికేతరులు క్యాంపియన్ లో పాల్గొన్నవారు ఆయా ప్రాంతాల నుంచి బయటికి వెళ్లాలన్నారు. లేనిపక్షంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓటర్లకు పులివెందుల 95 ఒంటిమిట్టలో 96 పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి ఆదివారం సాయంత్రం లోపల అందజేస్తామన్నారు. గతంలో ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పులివెందులలో 15 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను, ఒంటిమిట్టలో 10 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను గుర్తించడం జరిగిందన్నారు. అక్కడ సిసి కెమెరాల పర్యవేక్షణ, వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ లేని పోలింగ్ స్టేషన్లో వద్ద మైక్రోఅబ్సర్వను నియమించామని తెలిపారు. అలాగే ఉప ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్లో వద్ద త్రాగునీరు మెడికల్ ఎమర్జెన్సీ వంటి మోలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామపంచాయతీలు వద్ద పరిధిలో లేని పోలింగ్ స్టేషన్లు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సిస్టం సంబంధించి ఆర్టీసీ ఆటోలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అలాంటి పోలింగ్ బూతుల వద్ద నలుగురు సిబ్బందితో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ నాడు పవర్, క్యూలైన్ మేనేజ్మెంట్ వంటివి పూర్తి స్థాయిలో సిద్ధం చేశామన్నారు ఈనెల 11వ తేదీన ఉదయం పులివెందుల ఒంటిమిట్టకు పోలింగ్ మెటీరియల్ ను అందజేయడం జరుగుతుందన్నారు. హింసాత్మక ఘటనలకు తావు లేకుండా కట్టుతిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ తేదీ నాడు ఐదు గంటల వరకు క్యూలో నిలబడిన వారందరికీ ఓటు వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ లో పాల్గొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములకు తరలించడం జరుగుతుందన్నారు ఈనెల 14వ తేదీన స్థానిక మోలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ లో కౌంటింగ్ ప్రక్రియ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జడ్పిటిసి ఉపఎన్నికలకు సంబంధించి గత పది రోజులుగా కసరత్తులు ప్రారంభించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా సమస్యాత్మక ప్రాంతాలలో సాయుధ పోలీసులను నియమించడం జరిగిందన్నారు. రూట్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకొని స్టాటిస్టికల్ సర్వే లైన్స్ తో కట్టుదిట్టమైన పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .జిల్లాలోని మొత్తం 13 చెక్ పోస్ట్ ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట నియోజకవర్గ పరిధిలోని ఎంట్రీ పాయింట్లు వద్ద కట్టుదిడ్డమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్యాంపెయిన్ పూర్తయిన తర్వాత స్థానికేతరులు ఎవరు ఆయా ప్రాంతాల నుంచి వెళ్ళిపోవాలన్నారు. హోటల్స్ లాడ్జిలు కళ్యాణ మండపాలు అన్నిటిని పరిశీలిస్తున్నామని తెలిపారు. ట్రబుల్ షూటర్స్, బాంబు మేకర్, రౌడీషీటర్స్ నేర చరిత్ర కలిగిన వారందరి బైండోవర్ చేశామన్నారు. ఎన్నికలకు సమస్యలు సృష్టిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.పోలింగ్ స్టేషన్లో వద్ద వంద మీటర్ల పరిధిలో ఏపీఎస్పీ బెటాలియన్ తో సెక్యూరి, వీడియో కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెదురుమదురు సంఘటనలు జరగకుండా వజ్రా వెహికల్స్, మొబైల్ కెమెరా వెహికల్స్, నేత్ర వంటి అత్యాధునిక వ్యవస్థలతో గస్తీ కాస్తున్నామన్నారు. అలాగే పులివెందుల ఒంటిమిట్ట ప్రాంతాలలో రెండు డ్రోన్లతో గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రిటికల్ సమస్యాత్మక ప్రాంతాలలో అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి మూడు గ్రామాలను పరిధిలో పోలీస్ ఇన్స్పెక్టర్, పదిమంది కానిస్టేబుల్ తో భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఎప్పటికప్పుడు పరిస్థితితులను అంచనా వేస్తూ రాత్రి సమయాల్లో కూడా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ప్రజల అండతో తెలుగుదేశం విజయం ఖాయం: మంత్రి మండిపల్లి





రాజంపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త

జెడ్పి ఉప ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలకు రెండు చోట్ల హోరాహోరీగా, ప్రచారం నువ్వా నేనా అన్నట్టుగా సాగింది. పులివెందులలో చెదురుమదురు సంఘటనలు మినహా రెండు మండలాల్లో ప్రశాంతంగానే ప్రచారం ముగిసింది. చివరి రోజు అటు పులివెందుల ,ఇటు ఒంటిమిట్టలో వైసీపీ శ్రేణులు, టిడిపి శ్రేణులు బల ప్రదర్శన చేశారు. ప్రచార వేడిని పోలింగ్ దాకా కనిపించేటట్లు ర్యాలీలు నిర్వహించారు. ఒంటిమిట్టలో రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,బీసీ జనార్దన్ రెడ్డి, ఎండి ఫరుక్ లు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో ప్రచారాన్ని హోరెత్తించారు. ఇంటింటి ప్రచారం, ర్యాలీ ఆయా సామాజిక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంసారెడ్డి మాట్లాడుతూ ప్రజల అండతో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాకు జగన్ చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. ఒంటిమిట్టలో అభివృద్ధి చంద్రబాబు హయాంలోనే పెద్ద ఎత్తున జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఒంటిమిట్టలో అభివృద్ధి కావాలంటే ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరామని ,అందుకు అనుకూలంగానే అపూర్వ స్పందన లభించిందని, ఇదే తమ గెలుపుకు విశ్వాసమని పేర్కొన్నారు. మరోవైపు చివరి రోజు వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఒంటిమిట్టకు తరలి వచ్చాయి. భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మైక్ లతో ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్ట రెండు వైసిపి స్థానాలని, ఈ రెండింటినీ ఉప ఎన్నికల్లో కూడా గెలిచి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అదే తమ గెలుపుకు కారణమని పేర్కొన్నారు.



ఒంటిమిట్టలో చివరి రోజు ప్రచారంలో వైసీపీ నేతల ర్యాలీ

## దౌర్జన్యాలకు అరాచాకాలకు పెట్టింది పేరు వైకాపా

పులివెందుల, ఆగస్ట్ 10, ప్రభాత వార్త:



రాష్ట్రంలో ఇక వైయస్సార్ పార్టీ డైనో సరే అని, దౌర్జన్యాలకు అరాచకాలకు పేరు పెట్టిందే వైయస్ కుటుంబం దే అని , ఉప ఎన్నికలను బాయ్ కట్ చేసేందుకే వైకాపా సాకులు వెతుకుతోందని, జగన్ నోట నో నిజం అదే జగనిజమని , స్వతంత్ర అభ్యర్థి భరత్ నామినేషన్ రద్దు చేయడానికి వైకాపా విశ్వ ప్రయత్నాలు చేస్తోందని జమ్మలమడుగు బీజేపీ శాసన మండల సభ్యులు ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ ఎపి లో జగన్ 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని నిండా ముంచారు అని చంద్రబాబు నాయుడు మళ్లీ రాష్ట్రాన్ని ఆదాయపు రాష్ట్రంగా మారుస్తున్నారన్నారు. గతంలో పులివెందులలో జరిగిన ఎన్నికల్లో నామినేషన్ వేసే పరిస్థితి లేదని దౌర్జన్యాలు చేస్తూ అరాచకాలు చేసి ప్రత్యర్థి లేకుండా ఏకగ్రీవం చేసుకున్నారని రౌడీయిజం దౌర్జన్యం అది వైకాపాకే ఉందన్నారు టిడిపికి కేవలం అభివృద్ధి ఒక్కటే మంత్రంగా ముందుకు సాగుతుందన్నారు. అలాంటి అరాచకాలకు పాల్పడే వైకాపా నాయకులు ఎంపీ అవినాష్ రెడ్డి కూటమినేతలను విమర్శించే హక్కు లేదన్నారు. వైసిపి తప్పులు చేసే నిందలు టిడిపి పైన వేసే ఆలోచన చేస్తుందన్నారు. ఎన్నికలను ఏదో ఒక సాకు చూపి బాయ్ కాట్ చేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నది అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన భరత్ రెడ్డి నామినేషన్ రద్దు చేయాలని ఎలక్షన్ కమిషన్ కు , అదేవిధంగా కోర్టులో లంచ్ మోషన్ లో కూడా పంపడం జరిగిందని సోమవారం కూడా కోర్టులో రద్దు చేయడానికి వైసిపి విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని మేము రిగ్గింగ్ చేసుకోలేకపోయామని టీడీపీపై వైసీపీ నేతలు రకరకాల ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధివైపు అడుగులు వేస్తోందని పులివెందుల ఒంటిమిట్ట రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేస్తుందని సూపర్ సిక్స్ పథకాలే విజయ్ తీరాలకు చేరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మంత్రి సవిత, భాజపా నాయకులు శశిభూషణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని బలోపేతం చేద్దాం

రాయచోటి. ఆగస్టు 10 ప్రభాతవార్త

భారతదేశంలో భారతీయ జనతా పార్టీ మైనార్టీలకు వ్యతిరేకం కాదని అన్ని మతాలను సమదృష్టితో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ అన్నారు రాయచోటి పట్టణం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు అందరూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి పార్టీని బలోపేతం చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశించారని ఆయన చెప్పారు కావున కార్యకర్తలు రాష్ట్రంలో బలోపేతం చేయాలని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మాధవ్ భరోసానిచ్చారు ప్రతి కార్యకర్త నాయకులు పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలన్నారు శ్రీ నరేంద్ర మోడీ తీసుకున్న కార్యక్రమాలను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో హైలైట్ , అయ్యా అన్నారు మహిళలకు అధికారం బిజెపి ప్రభుత్వం ఇస్తుందన్నారు . తమ పార్టీ మేము ప్రతి ఒక్కరినీ ఒకేలా చూస్తాము, వారు ఇతరులను గౌరవిస్తారు అన్నారుభరత్ దేశంలో మతం ఆధారంగా ప్రజలపై వివక్ష చూపలేదు చూపము కూడా అన్నారుప్రతిపక్షాలు బిజెపి మైనారిటీలకు వ్యతిరేకంగా ఉన్న నకిలీ కథనాన్ని సృష్టిస్తున్నాయి తప్ప మా పార్టీ ఎప్పుడు ఎవరిని చిన్నచూపు చూడదన్నారు. బిజెపి ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా లేదు, వాస్తవానికి బిజెపి పార్టీలో అందరూ సమానంప్రతి కార్యకార్త బిజెపి ప్రభుత్వ ఆర్థిక మరియు ఆర్థిక సంస్కరణలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు భారీగా పాల్గొన్నారు






# ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటి సభ్యుల ప్రమాణ స్వీకారం





**బద్వేలు అర్బన్, ఆగస్టు 10 , ప్రభాతవార్త :**

పట్టణంలో జరిగిన 2025వ సంవత్సరం ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా గెలిచిన కొండపల్లి చిన్న సుబ్బారావు, వారి కమిటి సభ్యులతో కలిసి ఆదివారం వాసవిమాత సన్నిధిలో కమిటి సభ్యుల ప్రమాణస్వీకారం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టీటీడీ బోర్డు మెంబర్ చిప్పగిరి ప్రసాద్, కడప ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాసంశెట్టి సుధాకర్ గుప్తా ఆధ్వర్యంలో నూతన కమిటిగా ఎన్నికైన పలువురిని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సన్నిధిలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అధ్యక్షులుగా కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవాధ్యక్షులుగా కనమర్లపూటి శ్రీరామచంద్రప్రసాద్, సెక్రటరీగా ఉరిమి శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీలుగా సగళా గోవిందు స్వామి, డి.సుబ్బరాయుడు , సుభాష్‌కుమార్, బెస్తమళ్ల సునీల్‌కుమార్, ట్రెజరర్‌గా భూపాళం నాగరాజరావు, జాయింట్ ట్రెజరర్లుగా చిన్ని లక్ష్మీనారాయణ ప్రసాద్,గుబ్బా వెంకటేశ్వర్లు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, కొప్పరపు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మాలేపాటి వెంకటేశ్వరరావు, జూటూరు నాగరాజ, చాటకొండు సత్యనారాయణ ప్రసాద్, చలపాటి రవికుమార్, యాదాళ్ల క్రిష్ణమూర్తి, దర్శిసుబ్బరాజ తో పాటు మరో 36 మంది కమిటి సభ్యులు 11 మంది గౌరవ సభ్యులతో కలిసి వాసవిమాత సన్నిధిలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కొండపల్లి చిన్నసుబ్బారావు, గౌరవాధ్యక్షులు కనమర్లపూటి ప్రసాద్‌లు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో తనపై నమ్మకంతో గెలిపించినందుకు వారికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. పలువురు దాతల సహకారంతో అమ్మవారిశాలను మరింత అబివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు. దసరా ఉత్సవాలను కూడా ప్రొద్దుటూరు, మైసూరు తరహాలో దాతల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఆర్యవైశ్యుల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలు కృషిచేస్తామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారులు, వాసవి, వనితా క్లబ్, మహిలా మండలి, ఆవోపా కమిటి సబ్యులు పలువురిని సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వారితోపాటు పలువురిని పెంచలకోన పెంచల లక్ష్మినరసింహా స్వామి దేవాలయ వేద పండితులు పలువురిని వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి సుబ్రమణ్యం , ముచ్చర్ల సుధాకర్‌రావు,మాలేపాటి సునీల్‌కుమార్, సురేంద్ర,డాక్టర్ కోటా సుమన్ ,బయన వెంకటసుబ్బయ్య, తులసి సుబ్బారావు, మిట్టా సుబ్బారావు, చాటకొండు సత్యానంత్,సి.వి. నాగేశ్వరరావు, మెంటా వెంకట నాగేశ్వరరావు, తులసి క్రిష్ణమూర్తి, కనమర్లపూటి లక్షుమ్మయ్య, వల్లంకొండు పెంచలయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మితోపాటు పలువురు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ ప్రసాద్‌కు ఘన సన్మానం



**బద్వేలు అర్బన్, ఆగస్టు 10 , ప్రభాతవార్త :**

వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ అయినటువంటి కనమర్లపూటి శ్రీరామచంద్రప్రసాద్ ఆదివారం వాసవిమాత సన్నిధిలో ఆర్యవైశ్య వర్తకసంఘం గౌరవాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ సునీల్‌కుమార్, సురేంద్రకుమార్, గజమాల, పట్టుశాలువాతో సత్కరించి స్వీట్ బాక్స్ అందించి వారికి అభినందనలు తెలిపారు.అనంతరం మాలేపాటి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికలలో ప్రసాద్ చేపట్టిన కీలకపాత్ర ఆధారంగా ఈ విజయం సాధ్యమైందన్నారు. జనం మెచ్చిన నాయకునిగా సేవాగుణ సంపన్నులుగా, దైవారాధకులుగా, ఆర్యవైశ్యుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన ఆర్యవైశ్య జనహృదయ సామ్రాట్ వారికి, వారి కుటుంబసభ్యులకు వాసవిమాత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

**జూటూరు నాగరాజుకు ఘన సన్మానం:**

పొట్టిశ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్, టుబాకో మర్చంట్ జూటూరు నాగరాజ ఆదివారం ఆర్యవైశ్యవర్తక సంఘం ఉపాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి వారి కుటుంబ సభ్యులైన జూటూరువంశీకృష్ణ, శుభదీక్ష కుటుంబ సభ్యులతో పాటు పలువురు వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం నాగరాజ మాట్లాడుతూ తాము అమ్మవారి సేవలో ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయడంసంతోషకరమన్నారు. అమ్మవారిశాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. ఆర్యవైశ్యుల సమస్యల పట్ల వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అనంతరం పలువురికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**బద్వేలు అర్బన్, ఆగస్టు 10 , ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డు , సుమిత్రానగర్‌లో నివాసం ఉండేచెట్టూరి ఖాదర్‌బాష, హుస్సేనమ్మల కుమారుడైన మహమ్మద్‌బాష రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వివరాలలోకెళితే మహమ్మద్‌బాష శుక్రవారం నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని ఓ కళాశాలలో చదువుతున్న అతని చెల్లెలి వద్దకు వెళ్లి రాఖీ కట్టించుకుని బద్వేలుకు వస్తుండగా మర్రిపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతిచెందారన్న సమాచారం తెలియగానే వారి కుటుంబం శోకసంద్రంలో మునిగింది. మహమ్మద్‌బాష మృతి చెందిన విషయం తెలుసుకున్న 16వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి లకిడి విజయబాస్కర్, నిమ్మకాయల గురివిరెడ్డి, శివారెడ్డి, బాలిరెడ్డి, బాష, శివయ్య, సిద్దయ్య, మౌలాలి, చెన్నయ్యతోపాటు పలువురు స్థానిక సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆయన ఆత్మకు శాంతి చూకూరాలని ఆకాంక్షించారు.

## డాక్టర్ పాల్ రవికుమార్‌కు ఘన సన్మానం

**మదనపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త :**

అనంతపురం జిల్లాలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డి.సి.హెచ్. ఎస్)గా సేవలందిస్తూ, ఇటీవల పదవీ విరమణ పొందిన ఇ.ఎన్.టి వైద్య నిపుణులు డాక్టర్ పాల్ రవికుమార్ ను, వీసీకే పార్టీ భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు బాస్ అధినేత పీటీయం శివప్రసాద్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివప్రసాద్ తోపాటు విశ్రాంత మండల విద్యాధికారి ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, ఎస్బీఐ విశ్రాంత చీఫ్ మేనేజర్ మునివెంకటప్ప, ప్రముఖ గాయని భూదేవి, బాస్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, ఉద్యోగ సంఘ నాయకులు చిట్టిబాబు, గంపల శీనప్ప, పార్థసారథి, జయకుమార్, చిన్నప్ప, నరసింహులు, అర్జున్ నాయక్ లు మాట్లాడుతూ డాక్టర్ పాల్ రవికుమార్ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణుడిగా, వైద్యాధికారిగా 31 సంవత్సరాలపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించారని కొనియాడారు. తన ఉద్యోగ జీవితంలో ఒక్క పైసా కూడా లంచం తీసుకోని, అరుదైన అవినీతిరహిత అధికారి డాక్టర్ పాల్ రవికుమార్ అని చెప్పారు. అంబేడ్కర్ చెప్పిన శీలవంతమైన జీవన మార్గాన్ని కొన సాగిస్తూ, పే బ్యాక్ టూ ద సొసైటీ కోసం జ్ఞానాన్ని, ధనాన్ని, సమయాన్ని వెచ్చిస్తున్న సిసలైన అంబేడ్కర్ అనుచరుడు డాక్టర్ పాల్ రవికుమార్ అని, ఆయన జీవితం నేటి తరం ఉద్యోగులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని చెప్పారు. అనంతరం సన్మాన గ్రహీత డాక్టర్ పాల్ రవికుమార్ మాట్లాడుతూ తనను ఘనంగా సన్మానించిన బాస్, వీసీకే ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ల డానికి తన శేష జీవితాన్ని అంకితం చేస్తానని స్పష్టం చేశారు. ఈసందర్భంగా డాక్టర్ పాల్ రవికుమార్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆసనంపై కూర్చోబెట్టి, దుస్సాలువలతో సత్కరించి, పూలమాలలు వేసి, పుష్ప గుచ్చాలు అందజేసి, జ్ఞాపికలు బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో న్యాయవాది సోమశేఖర్, ఉద్యమ గాయకుడు సొన్నికంటి రెడ్డెప్ప, విశ్రాంత ఉద్యోగులు అంజప్ప గంగరాజు, సామాజిక కార్యకర్తలు కేశవన్న, పాదం శివన్న, బాస్ నాయకులు గంగాధర్, జి.వి. రమణ, దేగాని రమణ, బండకోట రవి, కె.టి. శేఖర్ లతోపాటు పెద్ద సంఖ్యలో బాస్, వీసీకే ప్రతినిధులు పాల్గొన్నారు.



## టిడిపిలోకి వలసల జోరు



**ఒంటిమిట్ట .ఆగస్టు. 10(ప్రభాతవార్త)**

ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నిక ప్రచారము సోమవారం సాయంత్రం నాటికి ముగుస్తుండటంతో ఇరు పార్టీల అగ్ర నాయకులు ప్రచారాల జోరు పెంచారు అనడంలోఎటువంటి సందేహం లేదు. ఎవరికివారు తమ తమ పార్టీల అభ్యర్థులను గెలిపించాలంటూ మండల ప్రజలను కోరుతున్నారు. ఈనెల 12వ తేదీన నిర్వహించబోయే ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికకు ఈరోజుతో ప్రచారం సమయం ముగిసింది. ఇరు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు అభ్యర్థులతో భాగస్వాములై మండలంలో ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలంటూ టిడిపి అగ్ర నాయకులు, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ వైసీపీ అగ్ర నాయకులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచార పర్వంలో పార్టీ చేరికలు జరుగుతున్నాయి. నర్వకాటి పల్లి గ్రామపంచాయతీలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో 70 కుటుంబాల ప్రజలు టిడిపిలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి 70 కుటుంబాల ప్రజలకు పసుపు కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో అధికార పార్టీ నేతలు మండలంలో విస్తృతంగా ప్రచారం చేసి తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా కోవడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్ర నాయకులు తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఎవరి పార్టీలకు చెందిన వారు తమ పార్టీ గెలుస్తుంది అంటూ ధైర్యంగా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎవరికివారు ప్రచారాల్లో విమర్శలతో బురద చల్లుకుంటున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ప్రచారాల్లో జరగకుండా పటిష్టమైన బందోబస్తు పోలీసులు కల్పిస్తున్నారు. వందల్లో బైండోవర్ కేసులు కనిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ తమ ఓటు హక్కు ద్వారా మండల ప్రజలు తుది నిర్ణయం ఇవ్వాలి. ఏ పార్టీకి ప్రజలు మొగ్గుచూపుతారు ఎవరికి అర్థం కాని పరిస్థితి ఇరు పార్టీల నాయకుల్లో ఆందోళన మొదలైంది. ఇరు పార్టీలకు చెందిన నాయకులు అభ్యర్థులు గెలుపు తమదేనంటూ ధీమామా వ్యక్తం చేస్తున్నారు. ఎవరు గెలుపుకైనా మండల ప్రజలు కారణంగా నిలుస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఏ పార్టీకి చెందిన నాయకుల ప్రచారాలు ఏ విధంగా ఉండిన చివరకు అన్ని గమనిస్తున్న ప్రజలు తమ అత్యంత విలువైన ఓటు హక్కు ద్వారా ఎవరిని అధికారంలో ఉంచాలి అనే విషయం తేల్చాలి.



## బాదితులు పోలీస్ స్టేషన్ ముట్టడి

**రామసముద్రం ఆగస్టు 10 ప్రభాతవార్త**



మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుని పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం చేశారని ఆరోపిస్తూ బాధిత కుటుంబాల వ్యక్తులు ఆదివారం పోలీస్ స్టేషన్ ను ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. బాదితుల వివారాల మేరకు రామసముద్రం ఆంజనేయ స్వామి కాలానికి చెందిన ఓ మైనర్ బాలికను బి.కొత్త కోటకు చెందిన గణేష్ అనే యువకుడు గత ఎనిమిదో తేదీ రాత్రి ఇంటి బీగాలు పగులగొట్టి బాలికను కిడ్నాప్ చేసి బలవంతంగా పెళ్లి చేసుకున్నాడు. .అంతేకాకుండా ఇంటిలోనీ బీరువాలో ఉన్న బంగారు నగలు,మూడు లక్షల నగదు ఎత్తుకెళ్లాడని బాదితులు అంటున్నారు. ఈ విషయమై స్థానిక పోలీసులకు పిర్యాదు చేసామని,అయితే నిందితుని పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం చూపడంతో తామే నిందితుని ఆచూకీ కనుక్కొని ఆదివారం మైనర్ బాలిక తోపాటు నిందితుడు గణేష్ ను పోలీసులకు అప్పగించినట్లు బాదితులు తెలిపారు. ఇంటినుండి ఎత్తుకెళ్లిన బంగారు నగలు,డబ్బు నిందితుని నుండి రాబట్టి, అతనిపై కేసు నమోదు చేయాలని బాధితులు పోలీసులను కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ గాజులు నగరంలో మిస్సింగ్ అయిన మైనర్ బాలిక గణేష్ పై బాల్యవివాహ నిరోధక చట్టం,పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి. రమేష్ బాబు తెలిపారు.

## పారిశుధ్య సమస్యలపై నిఘా పెట్టిన ఈవో..

**వేంపల్లి: ఆగస్టు 10 (ప్రభాత వార్త):**



రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ జనాభా, భౌగోళిక విస్తీర్ణము కలిగి దాదాపు 20 వార్డులు, 60.8 కిలోమీటర్ల డ్రైనేజీ కలిగిన వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీకి గత కొన్ని సంవత్సరాలుగా గ్రహణం పట్టి ఉండినది. ఎక్కడ చూసినా చెత్తాచెదారం, అపరిశుభ్రత, డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతూ ఉండడం నిత్య కృత్యమై పోయింది. ఈ నేపథ్యంలో ఏమి జరిగిందో ఏమో కానీ వీరపనాయుని పల్లి పంచాయితీ కార్యదర్శి వేంపల్లి పంచాయతీ యందు పనిచేయు క్లర్కును పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించమని అనడంతో తెల్లారి ఐదు గంటల నుండే పారిశుధ్య సిబ్బంది పరుగులు పెడుతుండడంతో మార్పు మొదలైందని ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం వేంపల్లి పై ప్రత్యేక దృష్టి కేటాయించినందుకు ప్రజలు జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ ఆఫీసర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిన భాజపా శ్రేణులు

**చిట్వేలి, ఆగస్టు10, ప్రభాతవార్త:**

భాజాపా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాధవన్ తొలిసారిగా హాజరవుతున్న రాయచోటి బహిరంగ సభకు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పిలుపుతో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆకేపాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం నుంచి భాజాపా శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తొంబరపు సుబ్బరాయుడు, ఆకేపాటి వెంకటరెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్థిక ప్రగతి తో పాటు దేశం అన్ని రంగాలలో పురోగతిని సాధించిందన్నారు. ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని కొనియాడారు. కేంద్రం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందరికీ తెలియపరచి రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాపూజీ,మహిళ నాయకులు రాయన ఆదిలక్ష్మమ్మ, నిర్మల, యన్నారు దిలీప్,ఎన్ శ్రీనివాసులు,చంద్రశేఖర్ నాయుడు,కారు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.


## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.

**చిట్వేలి, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ సాయి వికాస్ హై స్కూల్ నందు రాజంపేట ఎస్ ఆర్ హాస్పిటల్ వైద్యులు జనరల్ సర్జన్, యూరాలజీ డా: కరిముల్లా, గర్భకోశ నిపుణులు డా: మస్తానమ్మ లు ఆధ్వర్యంలో కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల పరిధిలోని సుమారు 100 మందికి పైగా ఈ సేవలను ఉపయోగించుకున్నారు. ఆసుపత్రి యాజమాన్యం దీర్ఘకాలిక సమస్యలకు పలు సూచనలతో పాటు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు రాయితీతో వైద్యం అందిస్తామని వైద్యులు తెలపడం విశేషం.

## లతా రెడ్డి గెలుపుకు మద్దూరి విక్రమార్క పోరాటం

**పులివెందుల, ఆగస్ట్ 10, ప్రభాత వార్త:**



పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి గెలుపు కోసం పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరీ వెంకటరామిరెడ్డి విక్రమార్క పోరాటం చేస్తున్నాడు. పులివెందుల మండల గ్రామీణ పంచాయతీలలో మద్దూరీ వెంకట్రామిరెడ్డికి బంధుత్వాలు, పరిచయాలు ఉండడంతో తనదైన శైలిలో లతారెడ్డి గెలుపు కోసం ప్రజలతో మమేకమవుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ లతా రెడ్డికి ఎందుకు ఓటు వేయాలో ప్రజలకు తెలుపుతూ ముందుకు వెళ్తున్నాడు. ఇప్పటికే కొత్తపల్లి నల్లపురెడ్డిపల్లి నల్ల గోండు వారి పల్లి, మోట్నూ తులపల్లి , కన్నంపల్లి గ్రామాలలో వైకాపా నుంచి టిడిపిలోకి చేర్చడంలో సఫీలీ కృతుడయ్యాడు. నియోజవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆదేశాలతో మద్దూరీ వెంకటరామిరెడ్డి అందరితో పాటు తాను కూడా కాకుండా ఒంటరిగానే ఇంటి ఇంటికి వెళ్లి ఎక్కడైతే గ్రామాలలో ప్రజలు మమయకమవుతుంటారో ఆ గుంపుల యందు ప్రజలతో మాట్లాడుతూ టిడిపి వైపు వారి మనసులను మార్చేలాగా వారిలో చైతన్యం చేస్తూ ముందుకు సాగాడు.

## అధికారం పోయిన అహంకారం వీడని వైకాపా

**పులివెందుల,ఆగస్ట్ 10, ప్రభాత వార్త:**



వైసీపీ అధికారం కోల్పోయినా అహంకార చర్యలు మానుకోలేదు అని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే దళితులపైన, గిరిజనుపైన దాడులు హత్యలు పెరిగాయి అని పులివెందుల పులకేశి సతీశ్ రెడ్డి అని సతీష్ రెడ్డిని చంపా ల్సిన అవసరం వైసీపీకి తప్ప టిడిపికి లేదు అని మడకశిర ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి నివాసంలో ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో అనిల్ రెడ్డి,దినేష్ రెడ్డి అనే కరుణాకర్ రెడ్డి అనుచరులు పవన్ అనే దళితున్ని కిడ్నాప్ చేసి బంధించి, హింసించి, వీడియో చిత్రీకరించి తండ్రికి పంపలేదా అని జగన్ అధికారంలో ఉండగా వైకాపా ఎమ్మెల్సీ డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసు పార్సిల్ చేశారనీ,పిర్యాదు ఇస్తే రెండో కొడుకును కూడా చంపుతామ ని బెదిరించారనీ అన్నారు. దళితులను ఓటు బ్యాంక్ గా చెప్పుకునే జగన్ వారిపైనే దాడులు చేశారన్నారు. అధికారానికి దూరంగా ఉన్న వారి అహంకారం పోలేదనీ నా ఎస్టీలు నా ఎస్సీలు నా బీసీ లోని మాట్లాడే జగన్ రెడ్డి భువన కరుణాకర్ రెడ్డి ఇంట్లో జరిగిన ఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు.

## మారేడు లతా రెడ్డిని గెలిపించండి

**గణమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**పులివెందుల, ఆగస్ట్ 10,ప్రభాత వార్త:**

పులివెందుల మండలంలోని అచ్చవెల్లి ఎస్సీ కాలనిలో పులివెందుల కూటమి జడ్పిటిసి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను ఆభ్యర్థించిన శింగణమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , మారెడ్డి రాంరెడ్డి, మారెడ్డి జయ భరత్ రెడ్డి ,డోన్ టీడీపీ ఇంచార్జ్ సుబ్బారెడ్డి , ఈ సందర్భంగా ప్రచారంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు చంద్రబాబు నాయుడు కి ఈ పులివెందుల జడ్పిటిసి ఎన్నికల బహుమతి ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో న్యాయం చేస్తుందని ప్రాంతాలకు అతీతంగా మా ప్రభుత్వం ముందుకు వస్తున్నాయి కావున ఇప్పుడు జరుగుతున్న ఉప ఎన్నికలలో మా రెడ్డి లతా రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్ల కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీకి ఓటేస్తే రౌడీయుజానికి ఓటేసినట్టే

**ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

**పులివెందుల ,ఆగస్ట్ 10, ప్రభాత వార్త:**



పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీకి ఓటు వేస్తే రౌడీయిజానికి, అరాచక త్వానికి ఓటు వేసినట్టే అని టీడీపీ నాయకులు మాపై దాడులు చేసి మా పైనే కేసులు పెడుతున్నారని, వైకాపా నాయకులపై కేసులు పెట్టిన మహిళలే నిలబడి టిడిపికి తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని ,ప్రజాబలం లేకే టిడిపి అరాచకాలు దౌర్జన్యాలు చేస్తున్నాయని, దాడులు చేసిన వారు యదేక్షగా తిరుగుతున్న అరెస్టు చేయలేదని, మాపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా టిడిపి నాయకులు ప్రత్యేక అల్లరి మూకలను ఏర్పాటు చేసి దాడులు చేసిందని వారిపై కేసులు ఉన్నా పోలీసులు మాత్రం అరెస్టు చేయలేదన్నారు. వైసీపీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ , హత్యాయత్నం వంటి కేసులు పెట్టి ముఖ్య నాయకులను అరెస్ట్ చేస్తున్నారన్నారు. ప్రశాంతంగా, పచ్చగా ఉండే పులివెందులలో అరాచకాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అధికార యంత్రాంగం చూడాలన్నారు. ఇవన్నీ ప్రజలు గమనించి అభివృద్ధి చేసిన వారికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

**కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్**

**పులివెందుల, ఆగస్ట్ 10,ప్రభాత వార్త:**



పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా భద్రతా చర్యలు చేపట్టామని కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్ అన్నారు. ఆదివారం పులివెందుల పట్టణంలోని స్థానిక డీఎస్పీ కార్యాలయం నందు మీడియాతో ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ ఉపఎన్నిక సంబంధించి 12 వ తేదీన జరిగే పోలింగ్ కు భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం ఆరు గ్రామ పంచాయతీలకు సంబంధించి 9 ప్రదేశాల్లో 17 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొత్తం కేంద్రాలను మూడు రూట్లుగా కేటాయించామనీ ప్రతి రూటుకు ఒక్కొక్క డీఎస్పీ అధికారి పర్యవేక్షిస్తారు అని అలాగే ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సిఐ అధికారితో పాటు 700 మంది సిబ్బందిని విధులు నిర్వర్తిస్తున్నారు అని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అసాంఘిక కార్యకలపాలకు దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రతి ఓటరు ప్రశాంత వాతావరణంలో వారి ఓటును వినియోగించుకునేలా పరుస్థితులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికలు జరిగేందుకు సహరించాలి

**డిఎస్పి మురళి నాయక్**

**పులివెందుల, ఆగస్ట్ 10, ప్రభాతవార్త:**



పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఒక ప్రకటనలో కోరారు. ప్రచారం ఆదివారం సాయంత్రం ముగిసినందున, పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల అభ్యర్థులు ఎవరూ ఎలాంటి రూపంలోనైనా ఎన్నికల ప్రచారం చేయరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించిన పక్షంలో, సంబంధిత అభ్యర్థులు మరియు సహకరించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అని అన్నారు. పట్టణంలోని అన్ని లాడ్జ్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానికేతర, బయట పాత్రలకు సంబంధించిన వ్యక్తులను బస చేయుటకు అనుమతి ఇవ్వకూడదని యజమానులకు సూచించారు. తనిఖీలో ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా పదార్థాలు కనబడిన వెంటనే పులివెందుల పోలీసులకు తక్షణమే సమాచారం ఇవాళ అన్నారు.

## సతీష్‌రెడ్డికి జగన్, అవినాష్ ల వల్లే ప్రాణ హాని

**ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి గెలుపు ఖాయం**

**కడప జిల్లా ఇంచార్జి మంత్రి సవిత**



**పులివెందుల , ఆగస్ట్ 10, ప్రభాత వార్త:**

మాజీ మంత్రి వైయస్ వివేక తరహాలోనే జగన్ అవినాష్ ల వలన సతీష్ రెడ్డికి ప్రాణ హాని ఉంది అని లోకేష్ ,బిటెక్ రవి ల వలన కాదు అని కడప జిల్లా ఇంచార్జి మంత్రి సవిత అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు జడ్పీటీసీ అభ్యర్థి తరుపున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ లో చేరిన సతీష్ రెడ్డి టీడీపీ తో నీకు ఎటువంటి ప్రమాదము లేదు జగన్, ఎంపీ అవినాష్ రెడ్డి లతో జాగ్రత్తగా ఉండాలన్నారు.వైసీపీ సతీష్ రెడ్డి వైసీపీ వెన్నుపోటుకు గురికాకుంటే మంచిది అన్నారు.వెన్నుపోటు కు కేర్ ఆఫ్ అడ్రస్ ఎంపీ అవినాష్ రెడ్డి అని అన్నారు. కూటమి ప్రభుత్వం కక్షయల ప్రభుత్వం కాదు అని అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం పోటీ పడుతుంద న్నారు.హత్యా రాజకీయాలు జగన్, ఎంపీ అవినాష్ రెడ్డి లకు తెలుసన్నారు.సీఎం చంద్రబాబు హత్యా రాజకీయా లను ప్రోత్సా హించరన్నారు.కొన్ని దశాబ్దల తర్వాత పులివెందులలో ఎన్నికలు జరుగుతున్నాయి అని ఓటర్లు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారన్నారు. పులివెందుల ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి గెలుపు ఖాయం అన్నారు.

## హర్ ఘర్ తిరంగా మహోత్సవాలు..




**కడప కార్పొరేషన్ ఆగస్టు 10 ప్రభాతవార్త:**

ఆదివారం కడప శిల్పారామం పరిపాలన అధికారి ఎస్ కృష్ణ ప్రసాద్ 79వ స్వాతంత్ర దినోత్సవ వారోత్సవాలను ప్రారంభించారు. వందేమాతరం గీతంతో ఈ ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ఈ స్వాతంత్ర దినోత్సవం కోసం పోరాటం చేశారు అన్నారు. ఈ వారోత్సవాలను భారత ప్రభుత్వం వారు వారం రోజుల పాటుగా నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే కడప శిల్పారామంలో నిర్వహించడం జరిగిందన్నారు. భారతియులైన మనము ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని, మనకోసం అహర్నిశలు శ్రమబడుతున్న జవానులకు గౌరవ వందనములు తెలియజేయాలని కోరారు. అనంతరం అఖిల్ బృందం సహకారంతో సాంస్కృత కార్యక్రమంలు నిర్వహించారు.

## ఒంటిమిట్టలో తెలుగుదేశం సుడిగాలి ప్రచారం

**రాజంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలో చివరి రోజు ఆదివారం తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని హోరెత్తించింది. రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎండీ ఫరూక్‌లు సుడిగాలి పర్యటన చేశారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రచార బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకొని పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. ఒంటిమిట్ట కళ్లా వీధిలో బలిజ సంఘం నాయకులతో వివిధ గ్రామాల నేతలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలిజ సామాజికవర్గ నేతలకు పార్టీలో ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ అభ్యర్థి కృష్ణా రెడ్డిని గెలిపించేందుకు స్వచ్ఛందంగా అందరూ పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆది నుంచి పార్టీకి మీరే కీలకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాలినేని హరిప్రసాద్, డీసీఎంఎస్ చైర్మెన్ జయప్రకాష్‌తో పాటు మండలంలోని ఒంటిమిట్ట, కొత్తపల్లె, నర్సన్నగారి పల్లె తదితర గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మరోవైపు ఒంటిమిట్ట ప్రధాన బజార్‌లో కూడ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. మరోవైపు నడింపల్లె, చెర్లోపల్లె బీసీ కాలనీలో పర్యటించారు. ఇబ్రహీంపేటలో పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. పార్టీకోసం పనిచేయాలని, పార్టీలో సముచిత స్థానం ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. అలాగే సాలబాద్ పంచాయతీ పరిధిలో పలువురు బీసీ నేతలు, దళిత సంఘం నేతలు రాంప్రసాద్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా వేరు వేరు కార్యక్రమాల్లో స్వయంగా పార్టీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించాలని మంత్రి కోరారు.

**ENDOWMENTS DEPARTMENT**
SRI VEERABRAHMENDRA SHAIVAGAMA VEDAPATASALA
Kandimallaiahpalli (V), B.Mattam(M), Kadapa District
**e-Procurement Tender**
NIT.NO.P/COE/813/2025-35 Dt:15-07-2025
E-Tenders are invited through the e-Procurement portal for Construction of Compound Wall. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
TRUSTEE

# వైభవంగా వినాయకుని కళ్యాణం




పెనగలూరు ఆగస్టు 10 ప్రభాతవార్త
మండలంలోని పి కొత్తపల్లి గ్రామంలో శనివారం రాత్రి తలమంచి గిరీష్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గిరీష్ రెడ్డి నిర్మించిన నూతన కళ్యాణ మండపంలో శనివారం రాత్రి తలమంచి రమణారెడ్డి చంద్రకళ దంపతుల ఆధ్వర్యంలో సిద్ధి బుద్ధి సమేత కార్యసిద్ధి వినాయక స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. పెనగలూరు గ్రామ పురోహితుడు చెంచు సుబ్బ నరసయ్య స్వామి అధ్యక్షతన పండితుల బృందం శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రమణారెడ్డి సారధ్యంలో భక్తుల విరాళాలతో నిర్మించిన కార్యసిద్ధి వినాయక స్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిగింది.

# విద్యార్థులకు ఏబిఎన్ ట్రస్టు ఉదారతం అమోఘం

### మిట్స్ ఛాన్సరల్ డాక్టర్ విజయభాస్కర్‌చౌదరి

మదనపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త :
ఏబిఎన్ ట్రస్టు (అనురాధ భాస్కర్‌నాయుడు) ద్వారా నిరుపేద విద్యార్థులకు విద్యాభ్యాసం కోసం రూ.5లక్షలు ఇవ్వడం అమోఘమంటూ మిట్స్‌డీమ్డ్ టు బి యూనివర్శిటి ఛాన్సరల్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి తెలిపారు. ఆదివారం పట్టణంలోని సొసైటికాలనీలో లయన్స్ కంటి ఆసుపత్రి ప్రాంగణం నందు బిటెక్, ఇంటర్‌మీడియట్ చదువుతున్న పేద విద్యార్థులకు చెక్కులుఅందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న 4గురు విద్యార్థులకు ఒకొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. అదే విధంగా ఇంటర్‌మీడియట్ చదువుతున్న 10 మంది విద్యార్థులకు ఒకొక్కరికి రూ.10వేలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్శిటి ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా లయన్ డాక్టర్ భాస్కర్‌నాయుడు, అనూరాధ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ ఏబిఎన్ ట్రస్టు ద్వారా ప్రతి ఏటా విద్యార్థులకు రూ.5లక్షలు పంపిణీ చేయడం గర్వకారణమని కితాబు ఇచ్చారు. ఈ ట్రస్టు ద్వారా చదువుకునే విద్యార్థులకు తమ యూనివర్శిటి నందు 50శాతం రాయితీ ఇస్తామని ప్రకటించారు. అనంతరం లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ భాస్కర్‌నాయుడు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగారపు రాందాస్‌చౌదరి, నాదేళ్ళ ద్వారకనాథ్, గౌతంకుమార్, ఆడిటర్ ప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, చైర్మెన్ జంగాల శివరామ్, డాక్టర్ అప్పినిపల్లి భాస్కరాచారి, డిష్‌రవి పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## వరసిద్ధి వినాయకుడు గుడికి శంకుస్థాపన



ఓబులవారిపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త
ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఆర్ఆర్ వన్3 వా వీధిలో నిర్మిస్తున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డిలు భూమి పూజ చేసి ఆలయ. నిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామ పెద్దలు ఆలయ కమిటీ పెద్దలు కల్లా చలపతి అనుమలగుండం చంద్రమోహన్ సూర్యనారాయణ మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన ఉపసర్పంచ్ కౌలూరి మధుసూదన్ రెడ్డి లక్ష రూపాయలు గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిం చారు కల్లా చలపతి 75 వేల రూపాయలు కొతారి వెంకట్ రమణ 50 వేల రూపాయలు విరాళం అందించి భక్తిని సాటుకున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు మంగంపేట గ్రామం ఆధ్యాత్మికతకు పెట్టింది పేరని ఎక్కడ ఆలయాలు అగ్రహారం నూటక్కా కొలనలు అమ్మవారి గుడిలో శివపార్వతులు గుడులు విరాజిల్లుతూ ఉండేవని అందుచేత ఇక్కడ ప్రజలు భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులను ఆరాధిస్తూ ఉంటారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చంద్రమోహన్ మరియు ఆలయ కమిటీ పెద్దలు గ్రామస్తులు కార్యకర్తలు మంగంపేట సిపిఓ గోపీనాథ్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం..

కలికిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని హెడ్ కానిస్టేబుళ్ల రాజేంద్రప్రసాద్, రఫీలు పేర్కొన్నారు. కలికిరి పీఎస్ ఆవరణంలో పోలీసులు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్ల రెడ్డప్ప, వెంకటరమణ, హోంగార్డు రామంజులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల లక్ష్మీదేవి ప్రమాణస్వీకారం

రాజంపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త
రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పగడాల లక్ష్మీదేవి సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జనసేన పార్టీకి రైల్వే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కూటమి ప్రభుత్వం ఇచ్చింది. అందులో భాగంగా లక్ష్మీదేవి ప్రమాణ స్వీకారోత్సవానికి జనసేన ముఖ్యనేత నాదెండ్ల మనోహర్ రానున్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీనివాసులు, టిడిపి, జనసేన, బిజెపి నేతలు పాల్గొంటారని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ రావాలని ఆమె ఆహ్వానించారు.

## 20మందికి సీఎం సహాయ నిధి పంపిణి

దువ్వూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:
నియోజికవర్గ పరిధిలోని 20మంది బాధితులకు సీఎం సహాయనిధి కింద 11లక్షల 50వేల రూపాయల చెక్కులను మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం బాధితులకు పంపిణీ చేశారు. ప్రొద్దుటూరులోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో 5మండలాలకు చెందిన బాధితులకు పిలిపించి వారికి చెక్కులను అందజేశారు. ఆరోగ్య రిత్యా సరిగా లేక ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారు ధరఖాస్తు చేసుకోగ వారికి సీఎం సహాయనిధి కింద ఆర్థిక సహాయం అందజేశారు. సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



## సీతరామ స్వామి 3వ వార్శికోత్సవ వేడుకలు

దువ్వూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:
మండల పరిధిలోని పుల్లారెడ్డి పేట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నందు 3వ వార్శికోత్సవ వేడుకలను సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ వార్శికోత్సవ వేడుకలను రాష్ట్ర మాజీ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేశామన్నారు. 11వ తేదిన మంటప ఆరాధన, గ్రామ దేవత శ్రీ పెద్దమ్మ తల్లికి ఆరాధన, మంగళహారతి, మంగళస్నానం, మహా మంగళహారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే 12వ తేదిన స్వామి వారికి అభిషేకాలు, నారాయణ హోమం, దీక్షా హోమాలు నిర్వహిస్తామన్నారు. 13వ తేదిన శ్రీ సీతారామ లక్ష్మణ వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం అలాగే మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్శికోత్సవ వేడుకల సంధర్బంగా మేళతాళాల భజన పోటీలు నిర్వహిస్తున్నామని వీటికి 14 బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా 25వేలు, చివరి బహుమతిగా 1000రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ తాళ్ల భజన పోటీలు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కష్టపడే రైతుకు నష్టం జరగకుండా చూడాలి

రాజుపాళెం, ఆగస్టు 10, ప్రభాతవార్త:




ఒక ప్రక్క ప్రకృతి వైపరిత్యాలు దానికి తోడు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతన్న పడిన కష్టాలకు నష్టం జత కట్టినట్లు ఉందని, మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం అని గొప్పగా చెప్పుకోవడమే తప్ప రైతు పరిస్థితి ధీనంగా ఉందని ప్రభుత్వం ఆదుకోవాలని మండల ఉపాధ్యక్షుడు వెలవలి నారాయణ రెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం మండల ఉపాధ్యక్షుడు వెలవలి నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కష్టంను లెక్క చేయడని పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక దీన స్థితిలో ఉన్నాడని వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవడంతో పాటు దిగుబడులను పెంచి దేశాభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఉన్న భూమిని అమ్ముకుందామన్న కొనేవారు లేరు, ఆ భూమిని బీడు పెట్టలేక సాగు చేయాల్సి వస్తుందని కష్టంతో పాటు ఖర్చులు భారం అవుతున్నా పంటను పండిస్తుంటే గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నాడని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వ్యవసాయం పైన దృష్టి సారించాలని కోరారు. ఎంపీడీఓ రామనాధ్ రెడ్డి మాట్లాడుతూ పీ4 పథకం ద్వారా పేదలను ఆదుకునేందుకు ఉన్నత స్థితిలో ఉన్న వారు ముందుకు రావాలని కోరారు. ఈ నెల 28నుంచి సెప్టెంబర్ 3వరకు మన ఊరు-మన రాజుపాళెం అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. గ్రామ సచివాలయాల్లో అధికారులు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5వరకు తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు చేపడుతన్న సంక్షేమం, అబివృద్ధి నివేదికలను సభ ముందు ఉంచారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు సమాధానం ఇస్తూ పరిష్కారానికి కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరభద్ర స్వామి ఆలయం మూసివేత

చాపాడు, ఆగష్టు 10.ప్రభాత వార్త :
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు దేవస్థాన సిబ్బంది అయిన శివయ్య శివైక్యం చెందినందున సోమవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు అలంకరణలతో పాటు, ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులకు దేవస్థానం తరఫున 15000 ఆర్థిక సహాయం అందజేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ తెలిపారు.

## గుంతల మయమైన సుండుపల్లె రహదారి..

సుండుపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త:
రాయచోటి సుండుపల్లె ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుకు ఇరువైపులా వంకలు దొర్లి మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. ముందే ఒక వరుస రహదారి కావడంతో అందులోనూ అక్కడక్కడ గుంతలమయమై ఉండి రోడ్డుకు ఇరువైపులా మట్టి కొట్టుకుపోయి నారవులుగా ఏర్పడి పెద్ద పెద్ద రాళ్లు బయటపడడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే ప్రక్కకు తొలుగేందుకు కూడా వీలు లేకుండా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ఇది ఇలా ఉంటే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అపాయం ఉందని అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని పలువురు వాహనదారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# సర్వీస్ వెపన్స్‌తో పౌరుడిని చంపడం పోలీసు విధి కాదు

### ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి అవసరం లేదు: (సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, ఆగష్టు 10 ప్రభాతవార్త :
న్యాయాన్ని అడ్డుకునే చర్యలకు అధికారిక డ్యూటీ ముసుగు వేయడాన్ని సమర్థించలేము అంటూ సుప్రీం కోర్టు స్పష్టం చేస్తూ ఒక పౌరుడిని నకిలీ ఎన్‌కౌంటర్‌లో చంపారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న పంజాబ్ పోలీసు అధికారులను నిర్దోషులుగా ప్రకటించేందుకు సుప్రీం కోర్టు నిరాకరిస్తూ ఈ తీర్పును వెలువరించింది. వివరాలలోకి వెళితే... తమపై విచారణ జరపడానికి సిఆర్‌పిసి సెక్షన్-197 క్రింద అనుమతి అవసరం అని నిందితులైన పోలీసు అధికారులు సమర్పించిన వాదనను కోర్టు తిరస్కరిస్తూ నిందితులైన అధికారులు యూనిఫాంలో లేనపుండు వారి అధికారిక ఆయుదాలను ఉపయోగించి మనుషులను చంపారని, దీనికి ప్రజా శాంతిని కాపాడటం లేదా చట్టబద్ధమైన అరెస్టు చేయడం వంటి విధులకు ఏలాంటి సహేతుకమైన సంబంధం లేదని కోర్టు పేర్కొంటూ సెక్షన్-197 క్రింద అనుమతి లేకుండా విచారణ జరుపరాదని నిషేధిస్తున్నదనే వాదన కూడా అంతే సమర్థనీయం కాదని కోర్టు తేల్చి చెప్పింది. పిటీషనర్లు సాధారణ దుస్తులలో వెళ్ళి ఒక పౌర వాహనాన్ని చుట్టుముట్టి అందులో ఉన్న వ్యక్తి పై అందరూ కలిసి కాల్పులు జరిపారని కోర్టు గుర్తు చేసింది. ఈ ప్రవర్తనతో స్వభావ రీత్యా శాంతి భద్రతలను తూచా తప్పకుండా కాపాడటం లేదా చట్టబద్ధమైన అరెస్టును అమలు చేయడం వంటి విధులకు ఏలాంటి సహేతుకమైన సంబంధం లేదని సర్వీసు వెపన్స్ చేతిలో ఉండటం లేదా తప్పుడు అధికారిక లక్ష్యం కూడా అధికార పరిధికి వెలుపల జరిపే చర్యలను "అధికారిక విధిని నిర్వర్తించేవి"గా మార్చలేవని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఒక గ్యాంగ్‌స్టర్‌తో జరిగిన ఎదురు కాల్పుల సమయంలో ఆత్మరక్షణ కోసం చర్య తీసుకున్నట్లు పోలీసులు ఈ కేసులో పేర్కొనగా 2015 నాటి ఈ సంఘటన తరువాత పోలీసులపై సెక్షన్-307 మరియు వెపన్స్ యాక్టు క్రింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపారని తెలిపారు. అయితే 2016 లో మృతుడి స్నేహితుడైన పిర్యాదుదారు ఇది నకిలీ ఎన్‌కౌంటర్ అని ఆరోపిస్తూ 9 మంది పోలీసు అధికారులు హత్య మరియు ఇతర నేరాలకు పాల్పడ్డారని పిర్యాదును దాఖలు చేస్తూ కారు నెంబరు ప్లేట్లను తొలగించడం ద్వారా సాక్ష్యాలను తారుమారు చేసినందుకు డిసిపి పేరును కూడా పిర్యాదులో పేర్కొనడం జరిగింది. ప్రత్యేక దర్యాప్తు బృంధం తరువాత పోలీసు వర్షన్ తప్పు అని తేల్చి 8 మంది అధికారులపై సెక్షన్-304 క్రింద హత్యా అభియోగాలను సిఫారసు చేస్తూ అసలు ఎఫ్‌ఐఆర్‌ను రద్దు చేయాలని ప్రతిపాదించింది. మెజిస్ట్రేట్ కోర్టు 9 మంది అధికారులకు సమన్లు జారీ చేస్తూ అభియోగాలను మోపుతూ 2019లో హైకోర్టు అభియోగాలను సమర్థించినప్పటికీ సెక్షన్-197 క్రింద ముందస్తు అనుమతి తీసుకోకపోవడాన్ని ఎత్తి చూపుతూ డిసిపిపై చర్యలను రద్దు చేయగా సుప్రీం కోర్టును ఆశ్రయించినంతట నిందితులైన పోలీసులు తమపై మోపిన అభియోగాలకు వ్యతిరేకంగా అప్పీలును దాఖలు చేశారు. డిసిపిని నిర్దోషిగా విడుదల చేయడానికి వ్యతిరేకంగా పిర్యాదుదారు అప్పీలును దాఖలు చేశారు. పోలీసులపై అభియోగాలు ఖరారు చేయడానికి సంబంధించి హై కోర్టు తీర్పును సుప్రీం కోర్టు ధృవీకరిస్తూ ఐపిసి సెక్షన్-201(సాక్ష్యం అదృశ్యం కోసం) క్రింద డిసిపిని నిర్దోషిగా ప్రకటించిన హై కోర్టు తీర్పులోని భాగాన్ని కోర్టు ప్రక్కన పెట్టింది. రిజిస్ట్రేషన్ ప్లేట్లను తొలగించడం వంటి సాక్ష్యాలను తారుమారు చేయడం అనేది సిఆర్‌పిసి సెక్షన్-197 క్రింద రక్షణ కల్పించే చర్య కాదని న్యాయస్థానం సుస్పష్టం చేసింది. గౌరి శంకర్ ప్రసాద్ ఎదిరి స్టేట్ ఆఫ్ బీహార్ (2000)5 ఎస్‌సిసి 15 కేసులో ఏర్పరచిన సంప్రదాయాలను ప్రస్తావిస్తూ న్యాయాన్ని అడ్డుకోవడం అనేది ముందస్తు అనుమతి అవసరమయ్యే విధుల పరిధిలోనికి రావు. పిర్యాదును రద్దు చేయడంలో హై కోర్టు తప్పు చేసిందని పేర్కొంటూ సాక్ష్యాలను తాజాగా అంచనా వేయడానికి ట్రయల్ కోర్టు విచారణను పునరుద్ధరిస్తూ చెప్పింది. ఈ మేరకు నిందితులైన పోలలీసు అధికారులు తమ నేరారోపణకు వ్యతిరేకంగా దాఖలు చేసిన అప్పీల్స్‌ను న్యాయస్థానం త్రోసిపుచ్చుతూ ఐపిసి సెక్షన్-201 క్రింద డిసిపిని నిర్దోషిగా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ పిర్యాదుదారు దాఖలు చేసిన పిటీషన్‌ను అనుమతినిస్తూ తే.29.4.2025 దీన ఈ తీర్పును వెలువరించింది. (హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ అండ్ అదర్స్ ఎదిరి పంజాబ్ ప్రభుత్వం ఎస్ఎల్‌పి 8656-8657/2019 విత్ క్రిమినల్ అప్పీల్-2289/2025 అరైజింగ్ ఇన్ ఎస్ఎల్‌పి (సిఆర్ఎల్-6534/2025 ప్రిన్సిపాల్ సింగ్ ఎదిరి డిసిపి పరంపాల్ సింగ్)

## ముస్లింమైనారిటీ మంత్రికి స్వాగతం



సిద్ధవటం ఆగస్టు 10 ప్రభాతవార్త
జెడ్పిటిసి ఉపఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ముస్లిం మైనారిటీ మంత్రి మహమ్మద్ ఫరూక్ రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆహ్వానం మేర సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రాపంచాయతీలోని ముస్లిం మైనారిటీ గ్రామమైన మహబూబ్ నగర్ కు విచ్చేశారు ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ అనుచరులు పూలవర్షం కురిపిస్తూ డ్రమ్స్ మెగిస్తూ బాణసంచా పేలుస్తూ గజమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం మహబూబ్ నగర్ లోని మసీదును సందర్శించి మతపెద్దలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలోనే అన్నిటినీ పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అతికారి చిన్న వెంకటయ్య సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య ఉప సర్పంచ్ హిదయతుల్లా రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య మహబూబ్ బాషా శ్రీకాంత్ ఎన్ఆర్ఐ చంద్ర అవ్వరు రవిశంకర్ జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

## భగవంత్ కేసరి చిత్రానికి ఉత్తమ అవార్డు



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త :
71 వ జాతీయ చలన చిత్రాల్లో ఉత్తమ తెలుగు చలన చిత్రంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి చిత్రానికి ఉత్తమ అవార్డు దక్కడంతో చాంద్ థియేటర్ వద్ద ఆదివారం థియేటర్ లీజ్ ప్రొప్రైటర్ సంపత్ రెడ్డి సహకారంతో నందమూరి బాలకృష్ణ అభిమానులు కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో కోనేటి ఓబుల్ రెడ్డి, గోమేధిక సుదర్శన్ మాట్లాడుతూ బాలకృష్ణ 65 సంవత్సరములు వచ్చినప్పటికీ తన నటన చాతుర్యాన్ని ఏ మాత్రం తగ్గలేదని బాలకృష్ణ 50 ఏళ్లు గా సినిమాల్లో నటిస్తున్నారని ఇప్పటికీ ఆయన చిత్రాలకు ఆదరణ తగ్గలేదని, భగవంత్ కేసరి సినిమాకు ఉత్తమ తెలుగు చలనచిత్రంగా అవార్డు దక్కడం అభిమానులందరికీ సంతోషం అన్నారు. కేక్ కట్ చేసిన అనంతరం అభిమానులకు భగవాన్ కేసరి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో సీజే వెంకటసుబ్బయ్య, నాగరాజు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగారపమ్మ తల్లికి పూజలు..

సుండుపల్లె, ఆగస్టు 10, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామ పంచాయతీ బండకాడ ఈడిగ పల్లెలో వెలసిన శ్రీ నాగారపమ్మ తల్లిని శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఉదయాన్నే పూజారులు అమ్మవారిని పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## అక్రమ రవాణా ముఠాచెరలో ఉన్న యువకులను రక్షించాలి

పీలేరు ఆగస్టు 10 ప్రభాతవార్త:
అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న మన రాష్ట్రానికి చెందిన11 మంది యువకులను రక్షించాలని న్యూఢిల్లీ లోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి అయిన శ్రీ పీయూష్ గోయల్‌కు పరిస్థితులు వివరించడం జరిగినది. ఈమేరకు వారు క్యాంప్ కార్యాల్నయ లో కలిసి థాయిలాండ్, మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని అక్కడి పరిస్థితులు వివరించడం జరిగింది . అన్నమయ్య జిల్లా చెందిన ముగ్గురు యువకులు తో పాటు ఎనిమిది మంది అక్రమ రవాణా చెరలో ఉన్నట్లు వివరించారు. ఆవేదన చూసిన మంత్రి గారు వెంటనే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్త శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం జయశంకర్‌ని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు.



## జే.సీ.ఆర్ గారూ.. మీరైనా

### కోసువారిపల్లె రోడ్డు పట్టించుకోండి.

తంబళ్లపల్లె ఆగస్టు 10 ప్రభాతవార్త ః
గత వైకాపా ఐదేళ్ల పాలనలో తంబళ్లపల్లె కోసువారిపల్లె రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో రోడ్డు గుంతల మయంగా మారింది. పలుమార్లు ఫిర్యాదులు చేసిన అప్పట్లో బుట్టదాకలయింది. కోసువారి పల్లె లో పీహెచ్సీ ఉండడం తో పాటు పాల వాహనాలు, స్కూల్ విద్యార్థుల ఆటోలు, ఆసుపత్రి ఉద్యోగులు, రైతులు, ప్రతిరోజు పదుల సంఖ్యలో వాహనాలు వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణం చేయాల్సి ఉంది. ఈ రోడ్డు గుంతల మయం కావడంతో వాహనదారులు ఈ వైపు రావడానికి భయపడుతున్నారు. సమీప గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుంతల్లో వర్షపు నిలిచి మడుగులను తలపిస్తున్నాయి.



## ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



బ్రహ్మంగారిమఠం ఆగస్టు 10 (ప్రభాత వార్త):
ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవం నిర్వహిస్తామని పిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు, ఆదివారం రథోత్సవంనకు ఉభయ దాతలైన బద్వేల్ గ్రామ వాస్తవ్యులు శ్రీనివాసులు ధర్మపత్ని రేఖ రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆదేశాలు మేరకు అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో శీలం నరసింహ గౌడ్ సతీమణి వనజ,అర్చకులు ప్రసాద్ ,మిథున్, సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, భక్తులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ కడియ వాండ్లపల్లెలో ఆదివారం ఎంపీడీవో మహ్మద్ రియాజు ద్దీన్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గం గాదేవిలు గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామంలో రక్షిత మంచినీటి బోరు, మో టారు మరమ్మతులకు గురి కావడంతో గ్రామంలో మం చినీటి సమస్య తలెత్తింది. ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ స్థానిక సర్పం చ్‌ని, కార్యదర్శిని ఆదేశించారు. దీంతో గ్రామంలో రక్షిత మంచినీటిబోరు, మోటారు మరమ్మతులు చేయడంతో స మస్య పరిష్కారం అయ్యింది. దీంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

పోరుమామిళ్ల రూరల్, ఆగస్ట్ 10ప్రభాతవార్త:
మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ఆదివారం పోరుమామిళ్ల పట్టణంలోని కనమర్లపూటి రామ సుబ్బారావు సతీమణి కనమర్లపూటి సిద్ధ కుమారికి లక్ష రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని హర్షం వ్యక్తం చేశారు.